DIGITAL EDITION

నక్షత్ర

అక్షరాలా వెలుగు

1-11-23 బుధ వారం

## ఘనంగా మంత్రి సత్యవతిరాథోడ్ జన్మదినవేడుకలు





మహబూబాబాద్, రాష్ట్ర గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత మంత్రి సత్యవతిరాథోడ్ కు పుష్ప గుచ్ఛం అందజేసి . జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, కురవి ఆలయ మాజీ ఛైర్మన్ బాదావత్ రాజునాయక్, కొత్తూరు (సి) సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి, బాణోత్ రామునాయక్, కురవి మండల నాయకులు ఇరుగు వెంకన్న,జర్నలిస్ట్ నద్దనూరి మహేష్,పాల్గొన్నారు.బిఆర్ఎస్ నాయకులు బాదే నాగయ్య,ఐలి నరహరి లు మంత్రి కి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు.

## సంక్షేమాన్ని మరిచిన
# సర్కారునుసాగనంపుదాం

**– కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి–**

**– శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఆకాంక్షిస్తూ ప్రచారం**



ఖమ్మం : ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా అరిగోస పెడుతున్న ఈ నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపుదామని కాంగ్రెస్ జిల్లా నాయకులు **పొంగులేటి** ప్రసాద్ రెడ్డి అన్నారు. పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి **పొంగులేటి** శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం రాత్రి మిద్దె వారి గూడెం, పొలిశెట్టి గూడెం, దాక్యా తండాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి, స్థానికులతో మాట్లాడి.. ఆరు గ్యారంటీలను వివరించారు. రోడ్లు, విద్య, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాలు రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో అందరికీ లభిస్తాయని ధైర్యం చెప్పారు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా మంజూరు చేయలేదని దాఖ్యా తండాలో మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి స్పందిస్తూ.. మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు కట్టిద్దామని అభయమిచ్చారు. మహిళలు జై కాంగ్రెస్.. జై శీనన్న నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ కె, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, మద్ది వీరారెడ్డి, తీర్థాల మాజీ సర్పంచ్ బోడ వెంకన్న, మారెమ్మ గుడి మాజీ చైర్మన్ లింగా శ్రీనివాస్, భోజెడ్ల సతీష్, తోట నాగేశ్వరరావు, మద్ది కిషోర్, కొర్లకుంట వేణు, పెండ్లి నకేష్ తదితరులు పాల్గొన్నారు.

## “జాతీయ ఐక్యత దినోత్సవం”



స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి “జాతీయ ఐక్యత దినోత్సవం” ను పురస్కరించుకుని ఈరోజు ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫోటోకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, అనంతరం సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ డా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఈసందర్భంగా మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తాం అన్నారు. వల్లభాయ్ పటేల్ తో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుంది. 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ నిజాం పాలనలో వున్న మన తెలంగాణ రాష్ట్రానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాట ప్రతిభతో 1948 సెప్టెంబర్ 17న భారత దేశంలో విలీనం కావడం జరిగింది. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళి అర్పిస్తూ, జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ. ఆర్ డియస్పి విజయ్ ప్రతాప్,, ఐ.టి.సెల్ డియస్పి శ్రీనివాస్ , ఇన్స్పెక్టర్ నరేందర్,యస్.బి. ఇన్స్పెక్టర్స్ బాలాజీ వరప్రసాద్ , డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ , ఆర్.ఐ.లు భాస్కర్, అనిల్, సోములు ఆఫీసు సూపరింటెండెంట్స్ మరియు సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## భుజాలకెత్తుకొని..అభయమిచ్చి



ఖమ్మం : పొంగులేటిశ్రీనివాస్ రెడ్డిని పాలేరు స్థానం నుంచి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలుపుతూ.. ఆయన సోదరుడు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ని ఆ పార్టీ శ్రేణులు భుజాలకి ఎత్తుకొని ఊరేగింపు తీసి అభయమిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం పొలిశెట్టి గూడెంలో మంగళవారం రాత్రి ఈ ఆత్మీయ ఘటన చోటుచేసుకుంది. కోలాటం నృత్యాలు, డప్పుల మోతలతో సందడి నెలకొంది. కళ్లెం వెంకటరెడ్డి, అల్లం వీరారెడ్డి, మాచారపు శ్రీనివాసరావు, బాబు, మద్ది వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలక పార్టీలకు బుద్ధి చెప్పాలి.



## నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి




**కురవి :** కార్పొరేట్లకు దాసోహమై కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, హక్కులను హరించి వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నికలలో బుద్ధి చెప్పాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొరివి మండల కేంద్రంలో ఏ ఐ టి యు సి 104 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘ గౌరవాధ్యక్షులు బుడమ వెంకన్న అరుణ పతాకాన్ని ఎగురవేయగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర సంగ్రామం లో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం, కార్మిక వర్గ ప్రయోజనాల కోసం మొట్టమొదట ఈ దేశంలో ఏర్పాటైన ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని ,సంఘటిత ,అసంఘటిత రంగ కార్మికుల హక్కులను సాధిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా అలుపెరగని పోరాటాలు నిర్వహించి ,కార్పొరేట్ సంస్థల శ్రమ దోపిడీపై హక్కులను హరించే విధంగా పాలకవర్గాలు చేపట్టిన విధానాలకు వ్యతిరేకంగా సుదీర్ఘ ఉద్యమాలు కొనసాగిస్తు కార్మిక పక్షపాతిగా గొప్ప చరిత్ర కలిగిన సంఘం ఏఐటియుసి .అసంఘటిత సంఘటిత కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమిస్తే ఈ దేశం, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ ఉక్కు పాదంతో ఆందోళనలను అణిచివేసి భయభ్రాంతులకు గురిచేసి ,సమ్మె చేయడమే నేరం, హక్కులనే అడగొద్దు అనే నియంతృత్వ విధానాలను పాల్పడుతున్న పాలక పార్టీలకు కార్మిక వర్గం సంగటితంగా చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, ఏఐటియుసి నాయకులు బోల్లం ఉప్పలయ్య ,కలగూర నాగరాజు, కన్నె వెంకన్న, దూది కట్ల సారయ్య, అప్పల వెంకన్న, బొల్లం అనిల్ ,కూరాకుల వీరన్న తదితరులు పాల్గొన్నారు.